# భూమాత మాడ్యూల్ అమలుకు ముందే సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 7 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూమాత పోర్టల్ అమలుకు ముందు మాడ్యూల్ లో తలెత్తే సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ఆర్డీవోలు ,తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 8 | జనవరి | 2025 ◆ పేజీలు : 6



# అపురూప క్షణాలు ఆసన్నం...

- రామయ్యకు సిద్ధమైన హంస వాహనం
- రేపు భద్రాద్రిలో వైభవోపేతంగా తెప్పోత్సవం
- హంస వాహనంపై విహరిస్తూ అనుగ్రహించనున్న సీతారాములు
- అధ్యయనోత్సవాలలోనే అపురూప ఘట్టం

**భద్రాచలం, జనవరి 7 (ప్రజాజ్యోతి):**

ఏకాదశీ మహిమ ఏముని పొగేడదను అని అపర వాగ్గేయకారుడు తూము నరసింహ దాసు తన కీర్తనలో పేర్కొన్నట్లుగా... అన్ని ఏకాదశుల్లో అత్యుత్తమమైనది వైకుంఠ ఏకాదశి. అంతటి పవిత్రమైన వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. వాస్తవానికి భద్రాచలం దివ్య క్షేత్రంలో డిసెంబర్ 31 నుంచి ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు ప్రారంభం కాగా ఈ ఉత్సవాలలో భాగంగా స్వామి వారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని అందజేస్తున్నారు. ఇదిలా ఉండగా అధ్యయనోత్సవాలలో ప్రధాన ఘట్టాలైన తెప్పోత్సవం

మిగతా 2 లో...





# శేష తల్పమున... సేదతీరి..

**బలరామావతారంలో దర్శనమిచ్చిన భద్రాచల రామయ్య**
**కనుల పండుగగా సాగుతున్న అధ్యయనోత్సవాలు**

**భద్రాచలం,జనవరి 7 (ప్రజాజ్యోతి):**

శేష తల్పమున సేద తీరి రెండు చేతుల్లో శంఖుచక్రాలు, మరో రెండు చేతుల్లో నాగలిని, గదను చేతబూని సీతాలక్ష్మమ్మలతో దర్శనమిచ్చిన బలరాముడికి భక్తజనం జేజేలు పలికారు. శ్రీహరికి శయన ఆదిశేషుని అంశతో జన్మించి, శ్రీకృష్ణునికి అన్నగా ఆయనకు ధర్మస్థాపనలో సహకరిస్తూ, అపర పరాక్రముడిగా పేరొందిన బలరామయ్య అవతారంలో స్వామివారిని భక్తులు కీర్తించారు. పగల్పత్తు ఉత్సవాలలో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి మంగళవారం బలరామావ తారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి ఆలయంలో తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాతం, ఆరాధన సేవలు జరిపారు. స్వామివారిని బలరామావతారంలో అలంకరించి బేడా మండపంలో కొలువుదీర్చగా


మిగతా 2 లో...

# ముక్కోటి ఉత్సవాలకు సౌకర్యాలు ఇవే





2 లో...



# సరిలేరు... మీకెవ్వరూ...

- సాటివారిగూడెంలో ఇసుక అక్రమ రారాజులు
- అక్రమంగా రాజ్యమేలే వారిని ఆపేదెవరు...?
- జోరుగా కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా

**లక్ష్మీదేవి పల్లి, జనవరి 7, (ప్రజాజ్యోతి)**

ఇప్పటికే పోలీసు రెవెన్యూ శాఖల కు సవాల్ విసిరుతూ విచ్చలవిడిగా రాజ్యమేలుతున్న ఇసుక అక్రమ రవాణా అరికట్టడంలో పోలీస్ రెవిన్యూ శాఖలు చేతులెత్తేసారని తెలుస్తుంది. అర్ధరాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణాను అధికారులు పట్టనట్టుగా వ్యవహరించడంతో మమ్మల్ని ఏం చేస్తారులే ముడుపులు ఇస్తున్నాం కదా అంటూ అనేక సాకులు చెబుతూ సందు గొందుల్లో నుంచి ఇసుక అక్రమ రవాణాలను ఎదేచ్ఛగా నడుపుతున్నారు. మేము ఎవరికీ భయపడం బెదిరేది లేదంటూ మా జోలికి వస్తే మేము ఎట్లా ఊరుకుంటాం. అక్రమాన్ని సక్రమం చేయడం ఎలాగో తెలుసు. కేసులు జరిమానాలు సదామాములే అంటూ చిరునవ్వు విసురుతూ అధికారులకే సవాలు విసురుతూ యదేచ్ఛగా ఇసుక రవాణా వెనక పెద్దల అండదండలు ఉన్నట్లే తెలుస్తుంది. ఇసుక అక్రమ రవాణాని అడ్డుకుంటే ఎలాంటి అధికారికైనా ముచ్చెమటలు పడతాయని మాకు అంత రాజకీయ బలం అండదండలు ఉన్నాయని హెచ్చరిస్తూ మరి బహిరంగంగా అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై విచ్చలవిడిగా ట్రాక్టర్లతో అతివేగంగా ఇసుక అక్రమ రవాణాను వాగుల్లో వంకల్లో నుంచి తీస్తూ

మిగతా 2 లో...

## సరిలేరు మీకెవ్వరూ...



(మొదటి పేజీ తరువాయి...)

మేము తగ్గేదేలే అంటూ హెచ్చరించడం పరిపాటిగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో బూడిదగడ్డ , పాత కొత్తగూడెం ,రామవరం, ప్రాంతాలలో లక్ష్మీదేవి పల్లి మండలం చాతకొండ, సాటివారిగూడెం ప్రాంతాలలో ఇలాంటి ఇసుక అక్రమ బకాసురుడు రాజ్యమేలుతున్నారంటే ఈ అక్రమాన్ని అడ్డుకునే నాథుడే లేడని అనిపిస్తుంది. ఇప్పటికే జిల్లా కేంద్రంలో ఉన్న కొద్దిపాటి వాగుల్లో ఇసుకను తోడేస్తూ భూగర్భ జలాలు అడుగంటుతున్న రానున్న వేసవిలో తాగునీటి విపత్తును ఎదుర్కోక తప్పదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పత్రికలో వార్త ప్రచురితమైన దగ్గర నుంచి అధికారుల హడావుడే తప్ప కార్య చరణ రూపం దాల్చడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ శాఖలు దృష్టిసారించి జోరుగా కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణాకు ముక్కుతాడు వేయాలని కోరుతున్నారు.

## భూమాత మాడ్యూల్ అమలుకు ముందే సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్ జితేష్ వి పాటిల్

(మొదటి పేజీ తరువాయి...)

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూమాత మాడ్యూల్ అమలు లో భాగంగా పోర్టల్ లో తలెత్తే సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలకు తీసుకోవలసిన చర్యలను అందరూ తహసిల్దారులు లిఖితపూర్వకంగా నిర్దేశిత పట్టిక ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. వచ్చిన సూచనలు, సలహాలను ఉన్నతాధికారులకు పంపడం ద్వారా మాడ్యూల్ లో మార్పులు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న భూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ ఓ ఆర్ చట్టం, కొత్త చట్టం పై తహసిల్దార్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల పరిధిలో ఉన్న అటవీ శాఖ భూముల వివరాలను అటవీ శాఖ గెజిటెడ్, రెవెన్యూ రికార్డులతో సరిచూసి ఏ సర్వే నెంబర్లు ఎంత అటవీ భూములు ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. దీని ద్వారా మిగిలిన ప్రభుత్వ భూములను ఎయిర్ పోర్ట్, ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్లు వంటి తదితర అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు.

## శేష తల్పమున సేదతీరి..

(మొదటి పేజీ తరువాయి...)

భక్తులు దర్శించుకున్నారు. పండితులు ప్రబంధాలను పఠించి, హారతిని సమర్పించారు. అనంతరం మహిళల కోలాటం, బాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారిని పల్లకీపై ఊరే గింపుగా మిథిలా స్టేడియం వద్దకు తీసుకొచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదిక వద్ద భక్తుల దర్శ –నార్థం ఉంచారు. అర్చకులు భక్తులకు స్వామి వారి ఆశీర్వచనాలను, నైవేద్యాన్ని ప్రసాదంగా అందచేశారు. తిరువీధి సేవను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితు లు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### నేడు కృష్ణావతారంలో దర్శనం

అధ్యయనోత్సవాలలో భాగంగా రామయ్య బుధవారం శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా జన్మించి, దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశు పాలుడు మొదలైన వారిని వధిస్తాడు. ధర్మవర్తను లైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి బోధించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుడి పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. చంద్రగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని దర్శించడం వల్ల శుభ ఫలితాలను పొందుతారని ప్రతీతి.



# అపురూప క్షణాలు ఆసన్నం

(మొదటి పేజీ తరువాయి...)

జనవరి 9న, వైకుంఠ ద్వార దర్శనం 10న నిర్వహించనుండగా ఇందుకు అనుగుణంగా ఇప్పటికే భద్రాచల పట్టణాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. ఒకవైపు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో స్వాగత ద్వారాలు, ఆలయ పరిసర ప్రాంతాలలో చలువ పందిళ్ల, చాందినీ వస్త్ర అలంకరణలు, విద్యుత్ దీపాలంకరణతో రామాలయం అధ్యయన శోబితంగా ప్రకాశిస్తోంది. గోదావరి తీరాన్ని సైతం సుందరంగా తీర్చిదిద్దారు.





### భద్రాద్రిలో తెప్పోత్సవమే ప్రత్యేకం ..

అధ్యయనోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన తెప్పోత్సవానికి నేడు భద్రాచలం వేదికగా నిలవనుంది. నేటి సాయంత్రం ఐదు గంటలకు గోదావరి నది తీరంలో స్వామివారు జలవిహారం చేస్తూ భక్తులకు దర్శన భాగ్యాన్ని ఇవ్వనున్నారు. రాష్ట్రంలో అత్యంత ఘనంగా జరిగే ఈ తెప్పోత్సవ కార్యక్రమానికి అత్యంత సుందరంగా హంస ఆకృతిలో లాంచిని అధికారులు సిద్ధం చేశారు. నిజానికి హంస తీరులో ఉన్న లాంచీలో స్వామి వారి తెప్పోత్సవ నిర్వహణకు శ్రీకారం చుట్టింది భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానమే.

### తొలి అడుగు భద్రాద్రిలోనే..

రాష్ట్రస్థాయిలో తొలిసారిగా భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో 1971లో ఆరంభమైన ఈ వేడుకకు ఇప్పుడు 53 ఏళ్లుగా అత్యంత వైభవంగా జరుగుతుంది. ఇక్కడ జరిగే ఈ ప్రక్రియలను పరిశీలించి ఇతర ప్రధాన దేవస్థానాలైన విజయవాడ, అన్నవరం, సింహాచలం, శ్రీశైలం తదితర దేవస్థానాల వారు కూడా ఇక్కడి తెప్పను తరలించి ఉత్సవాలను నిర్వహించేవారు. కాలక్రమంలో రవాణా ఖర్చులు భారీగా పెరగడంతో వారే సొంతంగా హంసాలంకృత తెప్పలను రూపొందించుకున్నారు. అయితే ఈ విధంగా హంసాలంకృత తెప్పోత్సవాన్ని రాష్ట్రంలోని అన్ని దేవస్థానాల్లో నిర్వహించేందుకు మార్గ దర్శకంగా నిలిచింది భద్రాద్రి దేవస్థానమే. 1971లో అప్పటి భద్రాద్రి పాలకమండలి చైర్మన్ అల్లూరి మూర్తిరాజు దీనికి శ్రీకారం చుట్టగా నాటి నుంచి ప్రారంభమైన ఈ ఉత్సవం ఏటా సరికొత్త హంగులతో జరుగుతోంది. కాలక్రమేణా వైకుంఠ ఏకాదశితో పాటు భద్రాద్రి రామయ్యకు గోదావరిలో నిర్వహించే హంసాలాకృత తెప్పోత్సవం బహుళ ప్రాచుర్యం పొందింది. దీనికి అప్పటి దేవస్థానం ఈవో నాగిరెడ్డి నుంచి కూడా సానుకూల స్పందన రావడంతో సారథి స్టూడియో సిబ్బందితో హంస సెట్టింగును లాంచీపై ఏర్పాటు చేశారు. భక్తుల నుంచి అనూహ్య స్పందన రావడంతో పలుమార్పులు చేస్తూ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో 1974లో అప్పటి ఈవో టి.సూరయ్య దేవస్థానానికి ప్రతీ ఏటా హంసాలంకృత సెట్టింగ్ తయారీ భారం కాకుండా శాశ్వతంగా హంసాలంకృత సెట్టింగ్ను తయారు చేసి లాంచీకి ఏటా అలంకరించడం ప్రారంభించారు. నాటి నుంచి నేటివరకు ప్రతీ ఏడాది ముక్కోటి ముందు రోజు సాయంత్రం పావన గౌతమీనదిలో తెప్పోత్సవం నిర్వహిస్తారు.

### నాడు 20 వేలతోనే...

తెప్పోత్సవం ప్రారంభమైన తొలినాలలో కార్యక్రమ నిర్వహణలో భాగంగా సుమారు రూ.20 వేలతో ఆనాడు శాశ్వత హంసాలంకృత సెట్టింగ్ ను రూపొందించడం విశేషం. నేడు తెప్పోత్సవానికి దేవస్థానం ఏటా రూ.12లక్షల వరకు వెచ్చిస్తోంది. ఇందులో బాణసంచాకు రూ.6లక్షలు, లాంచీ మరమ్మతులు, రంగులకు రూ.3 లక్షలు, ర్యాంప్ తయారీకి రూ.1.50లక్షలు, బారికేడింగ్, స్నాన పుట్టాల రంగులకు రూ.1.50లక్షలు వెచ్చిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా తొలి నాళ్లలో గోదావరి తీరాన వెలసిన భద్రాద్రి రామయ్యకు ఏటా నిర్వహించే అధ్యయనోత్సవాలు, బ్రహ్మోత్సవాల సమయంలో నాటు పడవల్లోనే తెప్పోత్సవాన్ని నిర్వహించేవారు. ముఖ్యంగా వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల్లో వైకుంఠ ఏకాదశికి ముందు రోజు నిర్వహించే తెప్పోత్సవం కూడా కేవలం నాటు పడవల మీదే నిర్వహించేవారు.

### ఏర్పాట్లు పూర్తి

హంసాలంకృత వాహనంపై రేపు వైభవోపేతంగా జరగనున్న తెప్పోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పటికే గోదావరి తీరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఇందు కోసం దేవస్థానం, రెవెన్యూ, పోలిస్, నీటిపారుదల శాఖ, పంచాయతీ, తదితర శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా పోలీసు శాఖ బందోబస్తుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలియజేశారు. ఇదిలా ఉండగా ముక్కోటిని పురస్కరించుకొని దేవస్థానం ఆధ్వర్యంలో రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేసినట్లుగా దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి తెలియజేశారు. ఈ ఏడాది ముక్కోటి ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వస్తారనే అంచనాలున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేశారు.



# ముక్కోటి ఉత్సవాలకు సౌకర్యాలు ఇవే

**భద్రాచలం, జనవరి 07 (ప్రజాజ్యోతి):** దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులకు సౌకర్యాలు ఇలా....

### ప్రసాదం కౌంటర్లు:

కోర్టు ఆవరణలో, స్టేడియం వెనుకు పార్కింగ్ స్థలంలో,

### వెహికిల్ పార్కింగ్ ప్రదేశాలు:

మిథిలా స్టేడియం వెనుక గల పార్కింగ్ స్థలం, గోదావరి బ్రిడ్జి పక్కన ఖాళీ స్థలం (మెయిన్ రోడ్డు), మార్కెట్ యార్డు(చర్ల రోడ్డు), జూనియర్ కళాశాల క్రీడామైదానం(ఐటీడీఏ రోడ్డు),

### సమాచార కేంద్రాలు:

ఆంజనేయస్వామి వారి విగ్రహం వద్ద, ఆర్టీసీ బస్ స్టాండు ఆవరణ. తానీషా కల్యా మండపం, ఇందిరాగాంధీ విగ్రహం వద్ద,

### మరుగుదొడ్లు, మూత్రశాలలు:

ఆర్టీసీ బస్ స్టాండు ఆవరణ, కల్యాణ మండపం పక్కన, గోదావరి నది స్నాన పుట్టాల పక్కన, విస్తాకాంప్లెక్సు వెనుక వైపు, వసతి సౌకర్యాల వద్ద

### ఉచిత వసతి సౌకర్యం:

విస్తాంకాంప్లెక్సు పక్కన, ప్రాథమిక చికిత్స కేంద్రాలు: ఆంజనేయస్వామి విగ్రహం వద్ద, ఆర్టీసీ బస్ స్టాండు, విస్తా కాంప్లెక్సు, గోదావరి ఘాట్, కల్యాణ మండపం వద్ద, ఆలయ ప్రాంగణంలో, తానీషా. కల్యాణ మండపంలో, సాధువుల మండపం,

### తాగునీరు:

అన్ని ప్రధాన కూడళ్లలో తాగునీటి కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

### భక్తులకు ముఖ్య సూచనలు ఇలా:

డిసెంబర్ 23న తెల్లవారుజామున 4గంటల నుంచి వైకుంఠ ద్వార దర్శనం ప్రవేశ క్యూలైను లోనికి అనుమతిస్తారు. ఉదయం 3.30 గంటల కల్లా వైకుంఠ ద్వారం వద్దకు రావాలి. సూచించిన గేటు ద్వారా క్యూలైన్లో మీ సెక్టార్లలోకి ప్రవేశించాలి. అంతేకాకుండా తెల్లవారుజామున 12.30 నుంచి 2.30 గంటల వరకు, తిరిగి తెల్లవారుజామున 4 గంటల నుంచి భక్తులకు మూలవరుల దర్శనం, ఉచిత దర్శనం, రూ100 ప్రత్యేక దర్శనం క్యూలైన్ల ద్వారా ఏర్పాటు చేశారు. సూచించిన గేటు ద్వారా క్యూలో మీ సెక్టారులోకి ప్రవేశించాలి. భక్తులు తమ వస్తువులను ఆభరణాలను జాగ్రత్తగా దొంగల బారి నుంచి కాపాడుకోవాలి. చిన్న పిల్లల జేబుల్లో వారి చిరునామాలను తెలుపు పత్రాలను ఉంచాలి. తప్పిపోయిన పిల్లల గురించి, చోరీ అయిన వస్తువుల గురించి వెంటనే పోలీసులకు, దేవాలయ ఆఫీసుకు సమాచారం అందించాలి.

### స్వామి వారి ప్రసాదం :

లడ్డూ 100 గ్రాములు రూ.25, పెద్ద లడ్డూ 400 గ్రాములు రూ.100 దేవస్థానం ఏర్పాటు చేసిన కౌంటర్లో విక్రయించబడును.

### భక్తుల సమాచారం కోసం :

దేవస్థానం, పోలీసు, స్వచ్ఛంద సంస్థల సహకారం పొందవచ్చు.

### అత్యవసర పరిస్థితుల్లో :

భద్రాచలం, ఏఎస్పీ 87126 82109, ల్యాండ్: 232440

పట్టణ పోలీసు స్టేషన్ 232433 లేదా 100

పట్టణ సీఐ: 87126 82105, ల్యాండ్ 232472

అగ్నిమాపక కేంద్రం 101

భద్రాద్రి దేవస్థానం కార్యాలయం 232428,

సీఆర్వో కార్యాలయం 7660007672 నెంబర్లలో సంపాదించవచ్చు.

# అపోహలొద్దు..అభివృద్ధికోసమే 'కార్పోరేషన్'

### ఆస్తుల విలువకు, జీవన ప్రమాణాల పెంపుకు కార్పోరేషన్ దోహదం

### గిరిజనులకు, గిరిజన చట్టాలకు ఏ డోకా లేదు

### పాల్వంచ మున్సిపాలిటీ ఎన్నికలకు బాటలు పడ్డాయి

### రాష్ట్రంలోనే రెండో పారిశ్రామిక జిల్లా గా భద్రాద్రి కొత్తగూడెం

### నియోజకవర్గంలో అభివృద్ధిని ఉరకలు వేయిద్దాం – కూనంనేని



**లక్ష్మీదేవిపల్లి / కొత్తగూడెం మునిసిపాలిటీ / డిసెంబర్ 7 ప్రజాజ్యోతి:**

జిల్లా కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే కార్పోరేషన్ ఏర్పాటు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసి సాధించానని, కార్పోరేషన్ ఏర్పాటు వల్ల నష్టం జరుగుతుందని కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, కొద్ది రోజుల్లోనే కొత్తగూడెం ప్రాంతం నగరాలకు తీసిపోని విధంగా అన్ని రంగాల్లో అవృద్ధి సాధిస్తుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మి దేవిపల్లి మండల పరిధిలోని టూరిజం హోటల్లో మంగళవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పోరేషన్ ఏర్పాటు వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజల ఆస్తులకు సరైన విలువ పెరుగుతుందన్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తున్న కొత్తగూడెం ప్రాంతం మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు దారులు ఏర్పడతాయని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, జిల్లాలో విస్తారంగా ఉన్న బొగ్గు, విద్యుత్, అటవీ, ఖనిజ సంపద ఆదారిత పరిశ్రమల ఏర్పాటు వేగవంతం కానుందన్నారు. మన పన్నులతోనే ఈప్రాంతంలో ప్రజల మౌలిక వసతులు కల్పిస్తున్న పరిస్థితిలో కార్పోరేషన్ ఏర్పాటు వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెద్ద మొత్తంలో అభివృద్ధి నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. గిరిజనులకు, గిరిజన చట్టాలకు, రిజర్వేషన్లకు, గిరిజనుల ఆస్తులకు ఎలాంటి నష్టం ఉండబోదని, మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాలు పూర్తిగా గిరిజన రాష్ట్రాలని అయినప్పటికి కార్పోరేషన్ విధానం అమలు జరుగుతూనే ఈ రాష్ట్రాల్లో గిరిజన చట్టాలు భేషుగ్గా అమలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. పన్నులు పెరుగుతాయని, ఉపాధిహామీ పథకం అమల్లో పేదలకు అన్యాయం జరుగుతుందనే వాదనల్లో వాస్తవం లేదని, ఎలాంటి మార్పులు లేకుండానే కార్పోరేషన్ పాలనా విధానం కొనసాగుతుందని చెప్పారు. నియోజకవర్గానికి మరో వరంగా విమానాశ్రయం రానుందని, రామవరం–గరీబీపేట ప్రాంతంలో విమానాశ్రయం నెలకొల్పేందుకు జరగాల్సిన సర్వేకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.88లక్షలు మంజూరు చేసిందని గుర్తుచేశారు. పురాతన భవనాల స్థానంలో కొత్త ప్రభుత్వ కార్యాలయాల భవనాలు నిర్మాణాలకు కృషి జరుగుతోందని, ఈఎస్ఐ ఆస్పత్రి, నూతన భూగర్భగనులు, ఐటిహబ్, క్రీడామైదానాలు, జూలాజికల్ పార్కు, ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలను కార్పోరేషన్గా ఏర్పాటు చేయడం పాల్వంచ మున్సిపాలిటికి ఎన్నికలు జరిగేందుకు బాటలు పడ్డాయని, పాతికేళ్ళుగా ఎన్నికలకు నోచుకోని ఈ మున్సిపాలిటీలో పాలక వర్గం ఏర్పాటు కావడం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన రాష్ట్ర మంత్రులు, బట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, రాజ్కుమార్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వి.పూర్ణచందర్రావు, భూక్య దస్రు, జి.వీరస్వామి, వంగ వెంకట్, భూక్య శ్రీనివాస్, దీటి లక్ష్మిపతి, పద్మజ, నాగరాజు, రాహుల్, ఫహీమ్, జక్కుల రాములు, నయిమ్ ఖురేషి, పల్లపోతు సాయి, కాంగ్రేస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్, కొత్వాల శ్రీనివాస్, ఆళ్ళ మురళి, నాగసీతారాములు, దేవి ప్రసన్న, ముత్తయ్య, ధర్మారావు, తూము చౌదరి, పెద్దబాబు, అంతోటి పాల్, శేఖర్, కె.వెంకన్న, పూనెం శ్రీను, వై.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులందరికీ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

### అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**దమ్మపేట / జనవరి07(ప్రజాజ్యోతి ):**

ఎన్నికల మెనిఫెస్టో లో అనేక వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను తుంగలో తొక్కిందని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము, పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ లు విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కూలీలందరికి 12వేల భృతిని ఇస్తామని హామి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారం చేపట్టాక ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో నామమాత్రంగా ఇస్తామని ప్రకటించడం కాంగ్రెస్ ప్రభుత్వ మోసకారితనానికి నిదర్శనమని అన్నారు. రైతు భరోసా 15 వేలు ఇస్తామని, 12 వేలుగా ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు అమాయక రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పి, రైతు భరోసా 15 వేలు ఇవ్వాల్సిందేనని ఎంఎల్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సంపూర్ణ రుణమాఫీ, రైతు కూలీలకు, మూడు ఎకరాల లోపు ఉన్న పేద రైతులకు 12 వేల రుపాయల ప్రోత్సాహకాలను అమలు చేసి, కౌలు రైతులకు రైతు భరోసాను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామిలను నిలబెట్టు కోవాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ పార్టీ మండల నాయకులు ఊకే అప్పారావు, కాక రమేష్, తాటి సత్యం, చాప ముత్యాలరావు, ఏఐయూకేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు, వాడే గిరి, లింగాలపల్లి పంచాయితీ మాజీ సర్పంచ్ వాడే జయ, కాక రాజు, సోయం లక్ష్మయ్య, సోయం నాగేశ్వరరావు, తాటి నారాయణ తధితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో అప్రెంటిస్ లను ఏ ఏరియా వాళ్ళని ఆ ఏరియా లో అప్రెంటిషిప్ ఇవ్వాలి

**కొత్తగూడెం సింగరేణి / జనవరి 7, (ప్రజాజ్యోతి ):**

సింగరేణి సంస్థలో అప్రెంటిస్ లను 11 ఏరియాలలో తీసుకోవడం జరుగుతుంది. గత ఐదు, ఆరు సంవత్సరాల నుండి ఏ ఏరియా వాళ్లని ఆ ఏరియాలలోనే తీసుకోవడం జరిగేది. కానీ ఇప్పుడు ఎవరి ఏరియాలో వారిని ఇవ్వకుండా ఏరియా మార్చడంతో ఇబ్బంది పడుతున్నారని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. ఈ వవిషయమై సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు, కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజుకు తెలియజేశారు. వారు డైరెక్టర్ (పా), తో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరిస్తారని తెలియజేశారు. మంగళవారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ జి.ఎం.కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అప్రెంటిషిప్ సింగరేణి కార్మికుల పిల్లలు, సింగరేణి ప్రభావిత గ్రామాలలోని చుట్టు పక్కల వాళ్లు ఉన్నారని తెలిపారు. వారికి వచ్చే పేమెంట్ ఎనిమిది వేలు, వారికి ఉండడానికి ఇల్లు రెంటుకు తీసుకోవాలి, వారు వసతులు సమకూర్చుకోవడానికి వారికి వచ్చే పేమెంట్ వారికి సరిపోదు కావున అప్రెంటిస్ లకు ఎవరి ఏరియాలో వారికే అప్రెంటిషిప్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కోటిరెడ్డి, ఇంజనీర్ అనిల్, ఫిట్ సెక్రటరీ సాగర్, సత్తార్ భాష, లక్ష్మణ్ రాజు, కిషోర్, కృష్ణ, రామచందర్, క్రాంతి తదితరులు ఉన్నారు.



# స్మశాన వాటికకు దారేది

### కబ్జాదారులతో కనుమరుగైన స్మశాన మార్గం

### స్మశానానికి మార్గం కోసం తహసిల్దార్ కి వినతిపత్రం



**అశ్వాపురం / జనవరి 7, (ప్రజాజ్యోతి ):**

అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్తులు ఎవరైనా మరణిస్తే స్మశాన వాటికకు వెళ్ళుటకు సరైన దారి లేక అష్టకష్టాలు పడుతున్నమంటూ సరైన రహదారి ఏర్పాటు చేయాలని మంగళవారం తహసిల్దార్ స్వర్ణకు అశ్వాపురం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మండల రెవిన్యూ నక్షాలో దారి ఉన్నప్పటికీ, ఆ దారి కొంత మంది చేతిలో కబ్జాకు గురికావడం వల్ల, వెళ్లే దారి సరిగా లేక ఎస్సీ కాలనీ, కాల్వ బజార్, చిన్నతండా, మల్లమ్మ సెంటర్ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తహసిల్దార్ సర్వేయర్ తో సర్వే చేయించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి దారి ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఇసంపల్లి కృష్ణ మాదిగ, బి ఆర్ ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గద్దల రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్దల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టును హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



**ఇల్లందు / జనవరి 7, (ప్రజాజ్యోతి ):**

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఓ కాంట్రాక్టర్ అవినీతిని వెలికి తీసినందుకు ఎన్డీటీవీ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాషవికంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ముకేష్ చంద్రకర్ హత్యను ఖండిస్తూ ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంట్రాక్టు పనులు చేయకుండా బిల్లులు తీసుకుంటున్న కాంట్రాక్టర్ పై వరుస కథనాలు రాయడంతో కక్షపూరితంగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను తక్షణమే జర్నలిస్టును హత్య చేయడం జరిగిందన్నారు. జర్నలిస్ట్ హత్యలో ఎంతటి వారు ఉన్న కానీ చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సరికొండ ప్రసాద్, మాటేటి మధు, బత్తుల రాధాకృష్ణ, శనిగరపు రాజేష్, శేషయ్య, దాస్యం సురేంద్రబాబు, చాగర్ల సంతోష్, గంట మహేందర్, సాధనపల్లి వివేకానంద, ఏఎస్ రావు, చాంద్ పాషా, గౌరీశెట్టి విజ్ఞాన్, పాశం రాకేష్, సలీం పాషా, పోరండ్ల సునీల్, అబ్బూరి డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాల సందర్బంగా స్వీట్ పంపిణి

**ఇల్లందు / జనవరి 7, (ప్రజాజ్యోతి ):**



రాజస్థాన్ అజ్మీర్ దర్గా 813వ ఉర్సు షరీఫ్ ఉత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని ప్రముఖ కూరగాయ ల వ్యాపారి యాకుబ్ సేటు కుమారులు స్వీట్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా యా కుబ్ సేటు కుమారులు మాట్లాడుతూ ప్రతి ఏడాది రాజస్థాన్ అజ్మీర్ దర్గా ఉత్సవాలను పురస్కరించుకొని స్వీట్ పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాకుబ్ సేటు కుమారులు గౌస్, జానీ, ఖాజా, కాంగ్రెస్ నాయకులు కోటగిరి దన్ రాజ్, అద్వకేట్ కలవల సుధాకర్, వ్యాపారులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుకలలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట / జనవరి07(ప్రజాజ్యోతి ):**

మండలకేంద్రంలోని అర్బన్ కాలనిలో మంగళవారం జరిగిన తిరువీధుల జేమ్స్ మనవడి అన్నప్రాసన వేడుకలలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గోని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు,మైనార్టీ నాయకులు అబ్దుల్ జిన్నా, మాజీ వార్డు సభ్యులు కౌలూరి నాగేశ్వరరావు, యువనాయకులు రూపా రాంబాబు తధితరులు పాల్గొన్నారు .

## జూదరులకు ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి కౌన్సిలింగ్



**దమ్మపేట / జనవరి07(ప్రజాజ్యోతి ):**

దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు సంవత్సరాల కాలంలో పేకాట, కోడిపందేల కేసులలో నిందుతులకు దమ్మపేట స్టేషన్ ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. జూదరులను ఉద్దేశిస్తూ ఎస్ఐ మాట్లాడుతూ జూదం కేసులలో నిందితులుగా ఉన్న సుమారు 80మందిని మంగళవారం స్థానిక స్టేషన్ ఆవరణలో హాజరుపర్చామని, రాబోయే సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని స్టేషన్ పరిధిలో జూదానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. మరలా భవిష్యత్తులో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచి బైండోవర్ చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని వినతి



**ఇల్లందు / జనవరి 7, (ప్రజాజ్యోతి ):**

మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మంగళవారం పంచాయతీ కార్యదర్శి సందీప్ కు భూపేష్‌నగర్ యువకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి అంగన్వాడీ కేంద్రం అద్దె ఇంట్లోనే నడిపిస్తున్నారని, పక్కా భవనం నిర్మించాలని కోరారు. అదే విధంగా ఒక చిన్న వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, పెళ్లిలు, చావుల సమయంలో నీటి సమస్య అవుతుందని పేర్కొన్నారు. సైడ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరు వైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాందావత్ రమేష్ బాబు, వంకుడోత్ విజయ్, మైసా అశోక్, ఎలకపల్లి కోటేష్, జర్పుల రాజేష్, భూక్యా అనిల్, గుగులోత్ వంశీ, గుగులోత్ రాందాస్, శెనిగరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో పతకాలను సాధించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ను అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం / జనవరి 7, (ప్రజాజ్యోతి ):**

జనవరి 4,5వ తేదీలలో హైదరాబాద్ లోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియం లో జరిగిన 11వ తెలంగాణ స్టేట్ లెవెల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ – 2025 పోటీలలో ఒక బంగారు ,రెండు వెండి పతకాలను సాధించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వీరభద్రంను మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా సన్మానించారు. 50–55 సంవత్సరాల వయసు కలిగి 5కి.మి,1500మీటర్స్,400 మీటర్స్ పరుగు పందెం విభాగాలలో పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం గారు 1500 మీటర్ల విభాగంలో బంగారు పతకాన్ని, 5కి.మి,400 మీటర్ల విభాగాలలో వెండి పథకాలను సాధించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో



గత 30సంవత్సరాలుగా పనిచేస్తూ 50సంవత్సరాల వయసు పైబడి కూడా రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన వీరభద్రం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ఉద్యోగులతో పాటు సామాన్య ప్రజలు తమ శారీరక సామర్ధ్యాన్ని చాటుకునే విధంగా కూడా ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొని తమకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించాలని తెలిపారు. త్వరలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో కూడా మరిన్ని పథకాలు సాధించి తనకు, పోలీసులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం వీరభద్రాన్ని శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు , తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు - ఐటీడీఏ పీవో రాహుల్

**భద్రాచలం / జనవరి 7 (ప్రజాజ్యోతి ):**

ఐటీడీఏ కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించకపోయినా, విధుల పట్ల అలసత్వం వహించిన శాఖాపరమైన చర్యలు తప్పవని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ హెచ్చరించారు. మంగళవారం ఐటీడీఏలో పలు విభాగాలను తిరిగి పరిశీలించిన ఆయన ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గిరిజన కుటుంబాల ఆర్థిక అభివృద్ధి దృష్ట్యా వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే గిరిజనులకు మౌలిక వసతులు కల్పించడానికి ఐటీడీఏ నెలకొల్పడం జరిగిందని, వారికి అవసరమైన పనులు చేయాల్సిన అధికారులు సమయపాలన పాటించాలని, అదేవిధంగా విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని లేదంటే అధికారపై చర్యలు ఉంటాయన్నారు. పనులను అశ్రద్ధ చేయవద్దని, ఏ విభాగానికి ఆ విభాగం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత సామాగ్రి ఉంటే వాటిని తొలగించి కార్యాలయాల్లో గదులు అందంగా తీర్చిదిద్దుకోవాలన్నారు ఆయన ఐటీడీఏలోని వివిధ విభాగాలను సందర్శిస్తున్న సమయంలో ఏ అధికారి ఏ పనులు చేస్తున్నారో అడిగి తెలుసుకుని కార్యా



లయానికి వివిధ నిమిత్తం వచ్చే గిరిజనులు ఇచ్చిన దరఖాస్తులను రిజిస్టర్లో నమోదు చేసుకొని అర్హులందరికీ పనులు పూర్తిచేసేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలనాధికారి సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టియుపిఎస్) ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**జూలూరుపాడు / జనవరి 7, (ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టియుపిఎస్ )కాలమానీ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడా కృష్ణ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లక్ష్మీనరసయ్య హాజరయ్యారు. అనంతరం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర కాలమని మంగళవారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, శాంత కుమారి, గురుమూర్తి, రామనాథం, ఉమామహేశ్వరి, వెంకటేశ్వర్లు, లలిత, సునీత, ప్రసాద్, శకుంతల, నాగ రమేష్, ప్రతాపరెడ్డి, ఉపేంద్రమ్మ ఉదయ సేటు తదితరులు ఉన్నారు.




## కాంగ్రెస్ గుండాయిజానికి బిజెపి బెదరదు -మాలోత్ గాంధీ నాయక్



**లక్ష్మీదేవిపల్లి / జనవరి 7, (ప్రజాజ్యోతి ):**

కాంగ్రెస్ గూండాయిజానికి బీజేపీ బెదరదని బీజేపీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ ధ్వజమెత్తాడు. సోమవారం హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి కార్యకర్తలపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఇలాంటి గూండాయిజం వలన బీజేపీ కార్యకర్తలకు భయం కలిగించదని తెలిపారు. ఈ అవమానకర చర్యకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సమస్యలపై మంత్రి కి జారే వినతి

**దమ్మపేట / జనవరి07, (ప్రజాజ్యోతి ):**

మండలంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. మండల పరిధిలోని సమస్యలను, అభివృద్ధి పనుల గురించి జారే మంత్రికి వివరించారు. ఎమ్మెల్యే వినతుల పై సానుకూలంగా స్పందించిన మంత్రి మండల అభివృద్ధికి తగిన సహకారం అందజేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావు గంగాధర్ రావు, కోటగిరి సత్యం



బాబు, యర్రగొర్ల రాధాకృష్ణ, చిన్నంశెట్టి యుగంధర్ తధితరులు పాల్గొన్నారు.

# రూ.3లక్షల ఎండుగంజాయి పట్టివేత

### ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు


### ద్విచక్రవాహనం, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం



**భద్రాచలం / జనవరి 7, (ప్రజాజ్యోతి ):**

ద్విచక్రవాహనంపై అక్రమంగా తరలిస్తున్న ఎండుగంజాయిని ఎక్సైజ్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జనార్ధన రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ గణేష్ ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ బృందం భద్రాచలం వద్ద రూట్వాచ్, వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై రావడంతో అనుమానం వచ్చి తనిఖీలు నిర్వహించగా 3.33 కిలోలు ఎండుగంజాయి ఉన్నట్లు గుర్తించి విచారించగా చింతూరువైపు నుంచి భద్రాచలం ద్విచక్రవాహనంపై ఖమ్మానికి చెందిన ఎస్ కె.నన్నేసాహెబ్, మస్కా రమేష్ లుగా చెబుతూ గంజాయిని విక్రయించేందుకు వెళుతున్నట్లు తెలిపారన్నారు. వారిని అదుపులోకి తీసుకుని ద్విచక్రవాహనంతో పాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని భద్రాచలం పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.3లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ పీఅండ్ఐ రమేష్, బాలు హెచ్సీ, ఈసీలు సుధీర్, వెంకట్, హరీష్, విజయ్, హనుమత్, ఉపేందర్లు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**ఇల్లందు /జనవరి 7, (ప్రజాజ్యోతి ):**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సియంపిఎఫ్ ) చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ వైస్ ఎంపిపి మండల రాము, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు లు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు, కీలకమైన వైద్య ప్రక్రియల సమయంలో అవసరమైన వారికి సిఎంపిఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. చెక్కులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, మాజీ ఎంపిటిసి పూనెం సురేందర్, మండల అధ్యక్షుడు పులి సైదులు, నాయకులు ప్రసన్నకుమార్, తాటి రాంబాబు, కున్సోత్ రాము, బియ్యని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యను పరిష్కరించాలి

**టేకులపల్లి / జనవరి 07, (ప్రజాజ్యోతి ) :**

గత ఐదు తరాలుగా ఈ ప్రాంతంలో భూములు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న బోడు సాగు గిరిజనేతరులు కూడా పట్టాలు ఇవ్వాలని రైతులు, టిఆర్ఎస్ నాయకులు అన్నారు.మంగళవారం టేకులపల్లి మండలం రామచంద్రుని పేట గ్రామానికి చెందిన పోడు సాగు చేస్తున్న గిరిజనులు, గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇవ్వాలని రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్కినేని సురేందర్ రావు, బొమ్మెర్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గత మూడు నాలుగు తరాల నుండి పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సర్వే చేసి గుర్తింపు నిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు లక్కినేని. సురేందర్రావు ,ఆర్ సి పేట మాజీ సర్పంచ్ ఈసాల.ఉపేందర్, ఆర్ సి పేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర కృష్ణ, ఆర్ సి పేట రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### –పిఎసిఎస్ మాజీ చైర్మన్ కరటూరి కృష్ణ



**ములకలపల్లి / జనవరి 07, (ప్రజాజ్యోతి ):**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ పిఏసీఎస్ చైర్మన్ కరటూరి కృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గుడ్ షెఫర్డ్ సిస్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా రైతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. వ్యాపారం చేసే మహిళలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎన్నో విధాలుగా కృషి చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోని, మహిళా సాధికారత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ దీప్తి, రాజ్యం సిబ్బంది సాగర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

### –నగదు, బంగారం అపహరణ

**భద్రాచలం /జనవరి 7( ప్రజాజ్యోతి ):**

తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు భీభత్సం సృష్టించిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం భద్రాచలం పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అశోక్ నగర్ కాలనీకి చెందిన రమేష్ ఇంట్లో తాళం వేసి ఉండగా మధ్యాహ్నం సమయంలో దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న బీరువాలో నగదు, బంగారం అపహరించి పరారయ్యారు. ఇంటికి వచ్చి చూసిన రమేష్, కుటుంబసభ్యులు రూ.1.50లక్షలు నగదు, నాలుగు బంగారు ఉంగరాలు చోరీకి గురయ్యాయని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తావుర్య తండాలో బోధ కాలు వ్యాధిగ్రస్తుల గుర్తింపు




**టేకులపల్లి /జనవరి 07, (ప్రజాజ్యోతి ):**

ఫైలేరియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఆదేశానుసారం స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో మండలంలోని తావుర్యా తండాలో రాత్రి 8 గంటల నుండి 11 గంటల మధ్య సమయంలో అనుమానాస్పద బోద కాల వ్యాదిగ్రస్తుల గుర్తింపుకై రక్తపూతల నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 399 మంది గ్రామస్తుల నుండి ర్యాండం గా నమూనాలను సేకరించారు. ఈ నమూనాలను పరీక్ష నిమిత్తం తెలంగాణ పరీక్ష కేంద్రానికి పంపించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్రా పార్వతి, ఇల్లందు హబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవ, సూపర్వైజర్ నాగు, బండి వెంకటేశ్వర్లు, రమేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన మహిళల జీవనోపాధికి ఆర్థిక వెసులుబాటు



**భద్రాచలం / జనవరి 7 (ప్రజాజ్యోతి ):**

గిరిజన మహిళల జీవనోపాధికి ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ఐటీడీఏ ఎప్పుడూ ముందుంటుందని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. మంగళవారం తన చాంబర్ లో సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు, న్యూట్రిమిక్స్ యూనిట్, చిక్కి యూనిట్ లక్ష్మీనగరం, దాల్మిల్ యూనిట్ తుమ్మల చెరువులో నడుపుకుంటున్న గిరిజన మహిళల జీవనోపాధి నిమిత్తం యూనిట్ కు రూ.5లక్షల చొప్పున మూడు యూనిట్లకు కలిపి రూ.15లక్షల చెక్కులను ఆ యూనిట్ మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పరిశ్రమలు నడుపుకుని ప్రతినెలా తీసుకున్న పైకం ఐటీడీఏకు చెల్లించాలన్నారు. చిన్నతరహా పరిశ్రమలను సక్రమంగా నడుపుకుంటూ జీవనోపాధి పెంపొందించుకోవాలని, లాభాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కరీం, జేడీఎం హరికృష్ణ, యూనిట్ల మహిళలు పాల్గొన్నారు.

## కంప్యూటర్ల సరఫరా టెండర్లు పూర్తి



**భద్రాచలం / జనవరి 7, (ప్రజాజ్యోతి ):**

గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు సులభతరంగా అవగతం చేసుకోవడానికి కంప్యూటర్లు ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయడం జరుగుతుందని, ఈ మేరకు కంప్యూటర్ల టెండర్ ప్రక్రియను కమిటీ సభ్యుల సమక్షంలో మంగళవారం ఐటీడీఏ పీవో రాహుల్ తన చాంబర్ లో ప్రారంభించారు. ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, మహబూబాబాద్, ఆదిలాబాద్ 11 మంది ఏజెన్సీదారులు టెండర్లు దాఖలు చేశారని, టెండర్లలో చూపిన రేట్లు కాక అతితక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు కంప్యూటర్లు సరఫరా చేసేందుకు ఆమోదించడం జరిగిందన్నారు. టెండర్ సమయంలో చూపిన కంప్యూటర్ క్యాటలాగ్ ప్రకారం ఏసీఆర్ కంపెనీ 76, హెచ్పీ కంపెనీకి సంబంధించి 14 కంప్యూటర్లు మాత్రమే 20 ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయాలని, నిబంధనలకు అతిక్రమించి వేరే ఇతర కంపెనీల కంప్యూటర్లు సరఫరా చేసినట్లు మా దృష్టికి వస్తే ఏజెన్సీలను రద్దు చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ. ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో అశోకుమార్, డీఎం జీసీసీ సమ్మయ్య, రమణమూర్తి, వివిధ కంపెనీల ఏజెన్సీదారులు పాల్గొన్నారు.

## వసతిగృహాల స్టేషనరీకి టెండర్ల ఆహ్వానం



**భద్రాచలం / జనవరి 7, (ప్రజాజ్యోతి ):**

జిల్లా గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలు, వసతిగృహాల్లోని విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ పేపర్, ఎగ్జామ్ ప్యాడ్, మ్యాప్ పాయింటింగ్, బుక్, మెటల్ స్కేల్, లాంగ్ నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, టైంవెల్ చేతి గడియారాల సరఫరాకు షీల్డ్ షార్ట్ టెండర్లు కోరుతున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ మంగళవారం తెలిపారు. టెండర్లలో పాన్ కార్డు , టిన్ కార్డు నెంబర్లు, బ్యాంక్ ఖాతా, అన్ని అర్హతలు కలిగిన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన వారు పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తికలిగిన టెండరుదారులు ఐటీడీఏ నుంచి 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మధ్యాహ్నం 3 గంటల వరకు టెండరు షెడ్యూల్ ఫారం పొందవచ్చని, టెండరు షెడ్యూల్ ధర రూ.2వేలు ఐటీడీఏ ఉపసంచాలకులు, భద్రాచలం పేరుతో ఎస్బీఐలో చెల్లుబాటు అయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించి పొందాలని సూచించారు. పూర్తి వివరాలకు ఐటీడీఏలో సంప్రదించాలని కోరారు.

# సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకుందాం...





## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు

### కోడి పందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం... ఎస్ఐ యయాతి రాజు

*అశ్వారావు పేట, జనవరి 07, ప్రజాజ్యోతి:*

సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకుందామని కోడిపందాలు, పేకాట వంటి జూదాల జోలికి పోకుండా ఉండాలని అశ్వారావు పేట ఎస్ఐ యయాతిరాజు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు సంవత్సరాల నుండి పేకాట, కోడిపందాల కేసుల్లో ఉన్న నిందితులు కోడి కత్తులు తయారుచేసే వారు, కట్టేవారు, పేకాట రాయుల్లు సుమారు 70 మందికి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేశారు. ఆయన మాట్లాడు తూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట వంటి జూదాలకు ఎటువంటి అనుమతులు లేవని వాటిని ప్రోత్స హించిన, ఆడిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పేకా ట, కోడిపందాల గురించి ప్రజలు ఎవరైనా సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, డయల్ 100 కి లేదా 8712682062 ఫొన్ ద్వారా సమాచారం అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి

## ఆశ వర్కర్లకు పని భారం తగ్గించాలి

### సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు

*టేకులపల్లి, జనవరి 7, ప్రజాజ్యోతి*



ఆశ వర్కర్లుగా పనిచేస్తున్న వారికి ఫిక్స్డ్ వేతనాన్ని ఇవ్వాలని, వారికి పని భారం తగ్గించాలని ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర నిర్వ హించి హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆరోగ్య శాఖ కమిషనర్కు ఆశా వర్కర్ల సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చి మంత్రి సీతక్కతో చర్చలు కూడా జరి పిన ఫలితం లేని కారణంగా ఈ నెల 10వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎమ్మె ల్యేలకు వినతి పత్రం అందజేయాలని రాష్ట్రకమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్య క్రమం జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లందు ఏరియా ఆసుపత్రి, రొంపేడు, కొమరారం, గుండాల ఆళ్లపల్లి, సులానగర్ పీ హెచ్ సీ లలో తిరిగి పీ హెచ్ సీ మీటింగులు నిర్వ హించి సమాయత్తం చేశారు. ఈ సంద ర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ తాళ్లూరి కృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారిని లెక్క చేయకుండా నిత్యం ప్రజలో ఉంటూ ప్రజారోగ్యాలను కాపాడే ఆశా వర్కర్ల కు ఫిక్స్డ్ వేతనం ఇవ్వకుండా టార్గెట్లు విధించడం, అధిక పని భారాన్ని మోపడం సరికాదని వారు అన్నారు. ఈ కార్యక్రమాలలో వజ్జ సుశీల, చీమలరమణ, గందసిరి ఉమా దేవి, సడియం సుగుణ, హైమ, మల్లేశ్వరి, లక్ష్మి, సరిత, సునీత, ఆది లక్ష్మి, చుంచువిజయ, చంద్రకళ, యశోద, వెంకటలక్ష్మి, పూర్ణ, సుజాత, విజయలలిత, కళ, పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### ములకలపల్లి ఎస్సై కిన్నెర రాజశేఖర్

*ములకలపల్లి, జనవరి 07, ప్రజాజ్యోతి:*



వాహనదారులంత బాధ్యతగా రోడ్డు భద్రతా నియమాలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నిలువరించగలమని ములకలపల్లి ఎస్సై కిన్నెర రాజశేఖర్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని జగన్నాథపురం ప్రధాన కూడలి నందు ఆటో కార్మికులు, వాహనదారులకు ట్రాఫిక్ నియమలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపిన, మైనర్లకు వాహనాలు ఇచ్చిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు మోటారు వాహన చట్టం ప్రకారం వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు మాన్ సింగ్, ఎండి జమీర్, కొవ్వకుల వెంకటరమణ, పండు, చంటి, పాండ్ర రాంబాబు, పింగళి శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు

*ములకలపల్లి / జనవరి 07, (ప్రజాజ్యోతి ):*

పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులపై ములకలపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిమ్మంపేట శివారులో పేకాట స్థావరం నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారివద్ద నుంచి, రూ 4700 నగదు, 4 మొబైల్ ఫోన్ లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12వేల రూపాయలు ఇవ్వాలి



*ములకలపల్లి / జనవరి 07, (ప్రజాజ్యోతి ):*

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారం లోకి వస్తే భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12వేల రూపాయలు ఇస్తానని వాగ్దానం చేసిన ప్రభుత్వం వెంటనే ఆ పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ. 12000 ఇవ్వాలని స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఆదాయ వనరులు లేని వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం గ్రామసభల ద్వారా లబ్ది దారులను గుర్తించి వారికీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు లోకి తీసుకురావాలన్నారు. కనీస వేతన చట్టం అమలు కోసం ప్రభుత్వం గ్రామాలలో ప్రచారం నిర్వహించి చట్టాన్ని పక్కడబందిగా అమలు చేయాలన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలిరేట్లు పెరగాలని, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో సంఘం మండల కార్యదర్శి మాలోత్ రావుజా, నాయకులు జగ్గు, సామిని, పులి వెంకటేశ్వర్లు, సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జీసీసీ హమాలీల సమస్యలు పరిష్కరించాలి



*భద్రాచలం టౌన్, జనవరి 7 (ప్రజాజ్యోతి )*

జీసీసీ హమాలీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి, కొలగాని రమేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సమ్మె శిబిరాన్ని ప్రారంభించి హమాలీ కార్మికులకు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలల క్రితం సివిల్ సప్లై హమీలీల రేట్ల ఒప్పందం జరిగినప్పటికీ ఇప్పటివరకు అమలుచేయకపోవడం వల్ల అనివార్య పరిస్థితుల్లో హమాలీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా గత ఆరురోజులుగా సమ్మె చేస్తున్నారన్నారు. ప్రభుత్వం హమాలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వారికి రావాల్సిన ఏరియర్స్, కొత్త జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగరాజు, అజయ్ కుమార్, మురళీకృష్ణ, హమాలీ నాయకులు ప్రసాద్, శేషు, లోకేష్, ముత్తయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపు

*భద్రాచలం టౌన్, జనవరి 7 (ప్రజాజ్యోతి )*

భద్రాచలం పట్టణంలోని బస్టాండ్ వద్ద కొలువైన శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆలయ హుండీని ఆలయ ఈవో గుజ్జా సుదర్శన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు లెక్కించారు. ఆలయంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని వారికి తోచిన కానుకలు హుండీలో వేయగా నాలుగు నెలల కాలానికి సంబంధించి హుండీని తెరిచి లెక్కించగా భక్తుల కానుకలు రూ.2,73, 191 ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంగాభారతి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.